


# నవభూమి వరంగల్

అనుబంధం

26 అక్టోబర్,2024 శనివారం పేజీలు:4

www.epaper.navabhoomi.in

## రైతులు ప్రభుత్వ కేంద్రంలోనే ధాన్యం

# కొనుగోలు చేసుకోవాలి

- రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల. యశస్వినీ రెడ్డి



**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్(25)** రైతులు ప్రభుత్వ కేంద్రంలోనే ధాన్యం కొనుగోలుచేసుకోవాలని,రైతునురాజుచేయడమేప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల.యశస్విని రెడ్డి తెలిపారు.జిల్లా లోనిదేవరుప్పుల మండలం మన్పహాడ్, దేవునిగుట్టతండా,తూర్పుతండా,గ్రామాలలో ప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలైన ఐకేపీప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి పాల్గొని శుక్రవా రం ప్రారంభించారు. ఈసందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వకొనుగోలుకేంద్రంలోనే రైతులుధాన్యంకొనుగోలు చేసి ప్రభుత్వమద్దతుధరనుపొందాలనితెలిపారు, రైతునురాజు చేయడమేలక్ష్యంగా తెలంగాణరాష్ట్రముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి కృషి అమోఘ మన్నారు. రైతులబాగుకోసంనిరంతరం కృషి చేసే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వమన్నారు.వరం గల్ రైతుడిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం500 రూపాయలబోనస్ఇస్తుందని తెలిపారు,ఇకభారతదేశానికి ఆనాడురైతులకు లక్షరుణమాఫీ,నేడుఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీచేసి నఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానీదేనన్నారు.దేశానికే అన్నం పెట్టే ధాన్యగారంగా తెలంగాణ మారుతుందని తెలిపారు,ప్రతి దాన్యగింజను ప్రభుత్వమే కొనుగోలుచేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మిమోసపోవద్దు అని సూచించారు, రైతులుతీసుకొచ్చిన ధాన్యాన్నివెంటనే కొను గోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు, వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తిచేయాలని సూచిం చారు,కొనుగోలు కేంద్రాలుమోసాలకు పాల్ప డితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక.సత్యనారాయణ, దేవరుప్పుల మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్, కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు,మాజీప్రజా ప్రతినిధులు,అధికారులు,స్థానిక రైతులు,ప్రజలు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను

# సందర్శించిన కేంద్ర బృందం




2

## రాజకీయాల కోసం రాలే

# అభివృద్ధి కోసం వచ్చాం

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**తొర్రూరు–నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేసి పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వి రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసిందని చెప్పారు. తాజాగా గ్రామాల అభివృద్ధికి సీఆర్ఆర్ నుండి రూ. 22 కోట్లు, తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం టీఎఫ్ సీడీ నుండి రూ. 5 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని, పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని సీఎం రేవంత్ రెడ్డి కృషితోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. చిల్లర రాజకీయాల కోసం పాలకుర్తికి రాలేదని, నియోజకవర్గ అభివృద్ధి కోసమే వచ్చామన్నారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను రాజకీయాలకతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# డిఏలు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

2

## నాథ్ సంకేత్ బిజి - 2 పత్తి పంటపై రైతులకు అవగాహన







**కాటారం,అక్టోబర్ 25 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలకేంద్రంలోని బొమ్మన వెంకటస్వామి అనే రైతు యొక్క పత్తి చేనులో నాథ్ బయో-జీన్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నాథ్ సంకేత్ బిజి-2 పత్తి రకంపై రైతులతో పంట ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.రైతులకు పత్తి పంట పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి నాథ్ సంకేత బిజి 2 విత్తనాల ఆవశ్యకత గురించి వివరంగా వివరించారు.ఈ సందర్భంగా డిప్యూటి మేనేజర్ నాంపల్లి తిరుపతి గారు మాట్లాడుతు ఈ నాథ్ సంకేత్ బిజి-2 హైబ్రిడ్ పత్తి గులాబీ రంగు పురుగు, రసం పీల్చే పురుగులను సమర్థవంతంగా తట్టు కొని పంట కాపుకు వస్తుందన్నారు.ఈ పత్తి పంట వేస్తే రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగు బడి పొంది లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కంపెనీ డిస్ట్రిబ్యూటర్ బొమ్మ సమ్మిరెడ్డి,డీలర్లు నిడిగొండ చెన్నకేశవ్,ఏండి. షెఫీ,కంపెనీ ప్రతినిధులు ఏంఓ ఇప్పలపల్లి దేవేందర్,ఎన్ఎఫ్ఏ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా అవార్డు అందుకున్న కాళేశ్వరం హరిత మేనేజర్ సురేష్

**కాటారం,అక్టోబర్ 25 నవభూమి ప్రతినిధి** :రాష్ట్ర టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల్లో భాగంగా కాళేశ్వరం హరిత హోటల్ మేనేజర్ జక్కం సురేష్ ఎక్సలెంట్ అవార్డు అందుకున్నారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనుపర్చినందుకు గాను హైదరాబాదు లోని హరిత టూరిజం భవన్ హెడ్ ఆఫీసు లో రాష్ట్ర టూరిజం శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.ప్రకాష్ రెడ్డి (ఐపీఎస్) చేతుల మీదుగా శుక్రవారం ఎక్సెంట్ అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందజేశారు.అవార్డు అందుకున్న సురేష్ ను పలువురు అభినందించారు.




### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను

# సందర్శించిన కేంద్ర బృందం

◆ కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,బయ్యారం సబ్ సెంటర్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన కేంద్ర బృందం












**కాటారం,అక్టోబర్ 25 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,అలాగే బయ్యారం సబ్ సెంటర్ లోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం రోజున నేషనల్ హెల్త్ సిస్టం రీ స్కోర్ సెంటర్ బృందం వారు సందర్శించారు.కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మౌనిక,ఏంఎల్ఏచ్ పి డాక్టర్ ప్రియాంక లను ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.గర్భిణీ స్త్రీల సేవల గురించి,చిన్న పిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల గురించి,క్షయ వ్యాధుల నివారణ మందుల గురించి,బిపి,షుగర్ పేషంట్ల గురించి,వాళ్లకు ఇచ్చే మందుల గురించి క్లుప్తంగా అడిగి తెలుసు కున్నారు.కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, బయ్యారం సబ్ సెంటర్ లోని ఆయుస్మాన్ సెంటర్ లో ఉన్న మందుల వివరాలు క్షుణ్ణంగా పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చే పేసేంట్లను స్వయంగా వారికి అందించే ఆరోగ్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, బయ్యారం సబ్ సెంటర్ లోని ఆయాస్మాన్ ఆరోగ్య కేంద్రంలో అందుతున్న ఆరోగ్య సేవల గురించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్య సేవలు బాగా ఉన్నాయని,ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్ పిఎచ్ఏ,విజయలక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.శ్రీదేవి,చిరంజీవి,కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మంతెన మౌనిక, ఏంఎల్ఎచ్ పి డాక్టర్.తోడే ప్రియాంక,హెల్త్ సూపర్ వైజర్ పద్మావతి,హెల్త్ అసిస్టెంట్ కాపార్తి రాజు, ఏఎన్ఎం పి.లక్ష్మీ,కుమ్మరి రజిత,ఆశా వర్కర్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

### మత్తు పదార్థాలపై విద్యార్థులకు

# అవగాహన సదస్సు

**కాటారం,అక్టోబర్ 25 నవభూమి ప్రతినిధి:**కాటా రం మండల కేంద్రం లోని ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం రోజున డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.విద్యార్థులు డ్రగ్స్ బారిన పడి జీవితాలు అంధకారం చేసుకుంటున్నారని,యువత డ్రగ్స్ బారిన పడకుండా మంచి అలవాట్లు పెంపొందించు కోవాలని,యాంటీ డ్రగ్స్ వాలంటరీ,కళాశాల లైబ్రేరియన్ రాచకట్ల విజయ అన్నారు.డ్రగ్స్ అవగాహన పై కాటారం ప్రభుత్వ కళాశాలలో, ప్రిన్సిపాల్ ఎన్,నర్సయ్య ఆదేశాల మేరకు శు క్రవారం రోజు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సురక్షితమైన వాతావణంలో విద్యార్థులు తమ చదువు కొనసాగించాలని మరింత బాధ్యతాయుత మైన పౌరులుగా అభివృద్ధి చెందడానికి కొన్ని చర్యలు తీసు కోవాల్సిన అవసరం ఉందని రాచ కట్ల విజయ విద్యార్థులకు తెలిపారు.డ్రగ్స్ లాంటి మహమ్మారి ని నిర్మూలించడానికి విద్యార్థుల తల్లిదండ్రుల అవసరం ఎంతైనా ఉందన్నారు.మాదకద్రవ్యాల వైపు విద్యార్థులు మొగ్గు చూపకుండా ఉండేందుకు వాళ్లను మానసికంగా సిద్ధం చేయడానికి ఈ కమిటీ ఏర్పడిందని,ఆమె పేర్కొన్నారు.మాదక ద్రవ్యాల విషయంలో తోటివారి ఒత్తిడిని నిరోధించేందుకు అవసరమైన నైపుణ్యాలతో యువతకు శిక్షణ ఇవ్వడం చాలా అవసరమన్నారు.ఈ కార్యక్రమం లో ఇంచార్జి ప్రిన్సిపల్ బుర్ర రాజబాబు గౌడ్ తో పాటు అధ్యాపకులు రెడ్డిమల్ల యాకూబ్,పోటు తిరుపతి,బరిగెల సంపత్,బొక్క స్వామి,గుగులోతు దేవోజి లతోపాటు,విద్యార్థిని,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న ఎఱ్ఱగుంటపల్లి యూత్ సభ్యులు

### స్మశాన వాటికలో వృద్ధుల కొరకు బెంచీల ఏర్పాటు







**కాటారం,అక్టోబర్ 25 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం లోని గారెపల్లిలో గల ఊరి చివర్లో ఉన్నటు వంటి స్మశాన వాటిక వద్ద పిల్లలు,వృద్దులు, ఆనారోగ్యంతో ఉన్నవారు సైతం కూర్చోడానికి ఎలాంటి సదుపాయాలు లేక పోవడంతో,వాళ్ళు పడుతున్న ఇబ్బందులు చూసిన ఏర్రగుంటపల్లి కి చెందిన యువకులు శుక్రవారం రోజున కూర్చోవ డానికి రెండు బెంచీలు ఏర్పాటు చేసారు.గారెపల్లి గ్రామంలొ ఇటీవలి కాలంలో స్వర్గస్తులైన అనంతుల శేఖరయ్య,కముటాల రాజేశం ల జ్ఞాపకార్థం వారి కుమారులైన ఆనంతుల శ్రీనివాస్, కముటాల రవీందర్ ల సహాయ సహకారాలతో స్మశాన వాటిక వద్ద శుక్రవారం రోజున రెండు బెంచీలు ఏర్పాటు చేసారు.ప్రజా సేవలో దూసు కెళ్తున్న ఎర్రగుంటపల్లి యూత్ సభ్యులను పలువురు అభినందించారు.బెంచీలు ఏర్పాటు కు సహాయ సహకారాలు అందించిన వారికి యూత్ సభ్యులు ధన్యవాదాలు తెలియజేసారు.

## హనుమాండ్ల తిరుపతిరెడ్డిని సన్మానించిన రాయపర్తి మండల పార్టీ నాయకులు

**రాయపర్తి 25 అక్టోబర్ (నవభూమి ప్రతినిధి ):**ఇటీవల కాలంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన హనుమా%శీ%డ్ల తిరుపతి రెడ్డిని, మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డిఈ కార్యక్రమంలోపాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టీఎంకృష్ణమాచార్యులు,మండల పార్టీనాయకులు:-రెంటలా గోవర్ధన్ రెడ్డి, చిర్ర మల్లయ్య,గబ్బేట బాబు,ఊళ్ళే%శీ%గల యాదగిరి,ఊళ్ళే%శీ%గల నర్సయ్య,గిరగాని రాజు,సారంగం, చెడుపాక వెంకట్, సుదర్శన్, శ్రీను, గు%శీ%టుక యాకయ్య మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.



## డిఏలు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**తొర్రూరు-నవభూమి:** ఉద్యోగ, ఉపాధ్యా యులకు పెండింగ్లో ఉన్న డీఏలను ,పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొర్రూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఐదు విడుతల డి.ఏ లను వెంటనే చెల్లించాలని,ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన జి.పి.ఎఫ్. టి.జి.ఎల్.ఐ, మెడికల్ రీయింబర్స్మెంటు, సరండర్ లీవ్, సప్లిమెంటరీ బిల్లులో చేసిన శాలరీలు వంటి బిల్లులు నెలల తరబడి ఈ-కుబేర్ల లో పెండింగ్ లో ఉన్నవాటిని వెంటనే చెల్లించాలని, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో పనిచేయుచున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు 'మినిమమ్ బేసిక్' వర్తింపజేయాలని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ప్రతి సంవత్సరము 10% చొప్పున పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ జిల్లా కోశాధికారి నాగ మల్లయ్య,మండల



### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి

◆ పాలకుర్తినియోజకవర్గఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్(25)** జిల్లాలోని కొడకండ్ల మండలం నర్సింగాపు రం గ్రామంలో నిర్వహించిన వడ్ల కొనుగోలు కేంద్రాన్నిశుక్రవారం పాలకుర్తిఎమ్మెల్యేమామి డాల.యశస్వినిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనిప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసినసమావేశంలోఎమ్మెల్యే పాల్గొనిమాట్లా డుతూ,సన్నవడ్లకు మార్కెట్ ధరతో పాటు 500రూపాయలుబోనస్అందిస్తున్నట్లు దీని కోసం25వేలకోట్ల నిధులను సమకూర్చినట్లు తెలిపారు.ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు ఎన్ని క్వింటాలు పండించిన 500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు,. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు,రైతులు విక్రయించిన వడ్లకు రెండు మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలలులోనే18 వేల కోట్ల రుణాలు మాఫీచేసినట్లు మరో3,4 నెలలలో మరో 12 వేలకోట ్లరుణాలు మాఫీచేనునట్లు తెలిపారు.రైతురుణాలను మాఫీచేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ప్రభుత్వ రేషన్షాప్ల ద్వారా ప్రతి తెల్లకార్డుదారులకు, సన్న బియ్యం త్వరలోఇస్తామని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా,అవకతవకలు జరిగిన,వెంటనే తమ దృష్టికితీసుకురావాలన్నారు.ఈకార్యక్రమంలోకొడక ండ్ల మండలకాంగ్రెస్పార్టీ అధ్యక్షులు ధరావత్ నురేష్నాయక్,కొడకండ్లబ్లాక్కాంగ్రెన్ అధ్యక్షులు.రాపాకసత్యనారాయణ,జిల్లా ప్రధానకార్యదర్శి నూనె ముంతల సోమనర సయ్య,కొడకండ్ల మండల ముఖ్యనాయకులు కీసర సునీల్రెడ్డి,గ్రామ పార్టీఅధ్యక్షులు,కప్పల రంగయ్య,బీసీసెల్అధ్యక్షులువలబోజురమేష్, పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ ఐతే రాజు.పనస శ్రీనివాస్,మ%శీ%మండల సోషల్మీడియా కోఆర్డినేటర్ బత్తుల వెంకన్న,గిరినీ క్రాంతి కుమార్,దేశగాని నాగరాజు,వంశీ.ప్రభుత్వ అధికారులు ఐకెపి సెంటర్ నిర్వాహకులు, మహిళాలువివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలురైతులుతదితరులుపాల్గొన్నారు

## మోండ్రాయి ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పాలకుర్తి ఎమ్మెల్యే

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్(25)** జిల్లాలోని కొడకడ్ల మండలం మోడ్రాయి గ్రామంలో నిర్వహించిన ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని పాలకుర్తిఎమ్మెల్యే మామిడాల.యశస్విని రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొని శుక్రవారం ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రైతులు ధాన్యాన్ని తగునాణ్యత ప్రమాణాలుపాటిస్తూ రైతులు తెచ్చిన వడ్లు ఐకేపీసెంటర్ యొక్క.నియమ నిబంధనలు ప్రకారం. ప్రభుత్వ ప్రకటించిన మద్దతుధరను పొందవలసిందిగా రైతులకు, తెలియజేస్తూ మాట్లాడారు.అదే విధంగా సన్నరకం వడ్ల కి రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన 500/బోనస్ గురించి తెలియజేయడం జరి గింది.ఈకార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్పార్టీఅధ్యక్షులుధరావత్.సురేష్ నా యక్,పాలకుర్తి నియోజకవం గ్యూత ్అధ్యక్షులు,ధారవత్. రాజేష్నాయక్,.కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,రాపాక సత్యనారాయణ జిల్లాకార్యదర్శి ధర్మారపు బిక్షపతి,కొడకండ్ల మండల యూత్ అధ్యక్షులు దూది మేట్ల యాకేష్యాదవ్, మండల ముఖ్యనాయకులు నెమరుగోమ్ముల వెంగళరావు,కొడకండ్ల టౌన్ మాజీసర్పంచ్ పసునూరి మధుసూదన్, మొండ్రాయి గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ.మల్లేష్.జిట్టబోయిన సోమన్న. గుగులోత్ నర సింహ,అధికారులు, ఐకెపిసెంటర్.నిర్వాహకులు, మహిళలురైతులు,, గ్రామ కాంగ్రెస్నాయకులు



,కాంగ్రెస్పార్టీఅనుబంధసంఘాలనాయకులు ,గ్రామయూత్ కాంగ్రెస్నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



**రాయపర్తి 25 అక్టోబర్ (నవ భూమి) :**రాయపర్తి మండలం శివరామ పురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నాగపూరి సోమయ్య గారి అక్క, బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి తాళ్ల పెల్లి గౌడ్ గారి పెద్దమ్మ పోషల శాంతమ్మ ఇటీవలే అనారోగ్యం తో మరణించగా వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన.బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి .బి.ఆర్.ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు చెవ్వ కాశీనాథం మరియు ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమపథకాలు అందించే బాధ్యత తీసుకుంటా

### ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిచెక్కుల పంపిణీ

**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్(25)** నియోజకవర్గంలోని అర్హులైనప్రతీకుటుంబా నికి సంక్షేమ పథకాలు అందించేబాధ్యతను ుకుంటానని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోనిఎమ్మెల్యేక్యాంపుకార్యాలయంలో జనగామటౌన్, బచ్చన్నపేట,నర్మేట్ట,తరిగొప్పుల మండలాలకు చెందిన70మంది లబ్ధిదారు లకు22,48,500 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధిచెక్కులను ఎమ్మెల్యే పల్లా రాజే శ్వర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ, ఎన్ని కల్లో ఇచ్చిన హామీ మేరకు సొంత దవాఖాన నీలిమా హాస్పిటల్లో ఉచిత వైద్యం కొనసాగు తుందని, నిత్యం నియోజకవర్గానికి చెందిన 350మంది రోగులు వస్తున్నారని వారి కోసం దవాఖానఆవరణలో ప్రత్యేకహాల్ నిర్మించి నట్లుతెలిపారు. పార్టీలకతీతంగాదవాఖానలోవైద్యసేవలుపేర్కొన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## కల్యాణలక్ష్మి,షాదీముబారక్ పేదింటి ఆడ బిడ్డలకు కొండంత భరోసా

### జనగామ ఎమ్మెల్యే పల్లా.రాజేశ్వర్ రెడ్డి



**నవభూమి జనగామ ప్రతినిధి అక్టోబర్(25)** కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ పథకాలు ఆడ బిడ్డలకు కొండంత భరోసా అని జనగామ ఎమ్మెల్యే పల్లా.రాజేశ్వర్ రెడ్డి కొనియాడారు శుక్రవారం పట్టణంలోని గాయత్రిఫంక్షన్ హా ల్లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతి థులుగా జనగామవ్యవసాయమార్కెట్ ఛైర్మెన్ బసుక.శివరాజ్ యాదవ్తో ఎమ్మెల్యే కలసి93మందిలబ్ధిదారులకుచెక్కులపంపిణి చేసిన అనంతరం వారు మాట్లాడారు.93మందిలబ్ధిదారులకుఒక్కొక్కరికిరూ.లక్షా 116 చొప్పున రూ.9,310,788 విలువ గల చెక్కులను పంపిణి చేశారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డ లకు కొండంత భరోసా ఇస్తున్నాయన్నారుపేదల సంక్షేమంకోసం రాష్ట్రప్రభుత్వం అనేక ప్రజాసంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిం దని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో మున్సి పల్ ఛైర్మన్ పోకల.జమునపట్టణకౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు మహిళలు తదిత రులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే

### మామిడాల యశస్విని రెడ్డి

**జనగామ నవభూమిప్రతినిధి అక్టోబర్(25)** జిల్లాలోని కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో సిఎంఆర్ఎఫ్ చెక్కులుశుక్రవారం పాలకుర్తిఎమ్మెల్యే మామిడాల. యశస్విని రెడ్డిచేతులమీదుగాపంపిణీచేశారు. ఈసందర్భంగాఏర్పాటుచేసినసమావేశానికిఎమ్మెల్యే.ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు.గతప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను ఇవ్వకుండా లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేసినారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చాక. పెండింగ్లో ఉన్న వాటిని కూడా ఇస్తున్నామనితెలిపారు.నియోజకవర్గంలోని అన్నిగ్రామాల్లో అభివృద్ధి పనులను జరుగు తున్నాయని, అభివృద్ధేకాంగ్రెస్ప్రభుత్వనినా దమని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి %శ్రీ%అన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వమని, ప్రజల అభీష్టం మేరకుఅభివృద్ధిసంక్షేమపథకాలనుఅమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రతినిరుపేద కుటుం బానికి కాంగ్రెస్ప్రభుత్వం,అండగా ఉంటుం దని, ఇండ్లులేని ప్రతిపేదవారినిక్షేత్రస్థాయిలో గుర్తించి, వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు, చేస్తామనితెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన కొనసాగుతు న్నదన్నారు.. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. నియోజకవర్గ సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధిపనులను చేపడుతూ అర్హులంద రికీ సంక్షేమపథకాలు అందిస్తామనిఎమ్మెల్యే స్పష్టంచేశారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు ధరావత్ సురేష్నాయక్,కొడకండ్ల బ్లాక్కాంగ్రెస్అధ్యక్షులు, రాపాక.సత్యనారాయణ,ప్రజాప్రతినిధులు,అధికారులు, నాయ కులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## రైతు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

### జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**నవభూమి జనగామ ప్రతినిధి అక్టోబర్(25)** కొమురవెల్లి మండలంలోని మర్రిముచ్చాల లో అప్పులబాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్యచేసుకున్న రైతువంగ.మహేందర్ రెడ్డి కుటుంబాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతి చెందిన రైతు కుటుంబా నికి అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీని ఇచ్చారు.ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సిలువేరు సిద్ధప్ప,మాజీ వైస్ఎంపీపీకాయిత రాజేందర్రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గీస బిక్షపతి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వంగ చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు తలారి కిషన్, బోడిగం కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు వంగ రాణి, బద్దిపడగ నరసింహారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు చదరుపల్లి నర్సింగరావు, బోడిగం వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పద్మయ్య సైదమ్మలకు భరోసానీచ్చిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్(25)** పాలకుర్తి నియోజక వర్గంలోనితొర్రూరు మం డలం వెలికట్టగ్రామంలోనీ మన్నెం పద్మయ్య - సైదమ్మ పెంకుటిల్లు షార్ట్ సర్క్యూట్తో ప్రమా దవశాత్తు కాలడంతో ఇంట్లోఉన్న సామాన్లు సర్టిఫికెట్లన్ని పూర్తిగా కాలిపోయి బూడిద య్యాయి.అట్టివిషయంతెలుసుకున్నపాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పద్మయ్య సైదమ్మలతోస్వయంగా మాట్లాడి ఇల్లు దగ్ధం అవ్వడానికి గలకారణాలు అడిగి తెలుసు కున్నారు.ఈసందర్భంగాఎమ్మెల్యేమాట్లాడుతూ,పద్మయ్య సైదమ్మల ఇల్లు షార్ట్ సర్క్యూ ట్తో కాలిపోవడం చాలా బాధాకరమని కచ్చి తంగా ఆట్టి దంపతులకు అండగా ఉంటా నని భరోసానిచ్చారు.వారికి తక్షణఆర్థికసహా యం అందచేశారు.ఎంమ్మెల్యేవెంట తొర్రూర్ మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

